నేటి దినపత్రిక
# సూర్య
తూర్పు గోదావరి

గురువారం | డిశంబర్ 27, 2018 | పేజీలు 8

# సాంకేతిక మేథోమధనం

- టెక్నో ఫెయిర్‌కు సిద్ధమైన జెఎన్టీయుకె
- హాజరుకానున్న వివిధ కళాశాలల విద్యార్థులు
- దశాబ్ది వేడుకలలో జెఎన్టీయుకె

**మేజర్‌న్యూస్, కాకినాడ :** ఆధునిక వేగవంతమైన ప్రపంచంతో పోటీ పడుతూ సాంకేతిక ఫలాలను మరింతగా పెంచేందుకు మేథోమధనం దిశగా జెఎన్టీయుకె అడుగులు వేస్తోంది. జెఎన్టీయుకె ఏర్పడి దశాబ్ద కాలం (పదేళ్ళు) పూర్తయిన సందర్భంగా గురు, శుక్రవారాల్లో టెక్నో ఫెయిర్ పేరిట విద్యార్థుల, అధ్యాపకుల శాస్త్రీయ విజ్ఞాన సమ్మేళనాన్ని నిర్వహిస్తోంది. కేంద్ర, మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ, జెఎన్టీయుకె డిజైన్ ఇన్నోవేషన్ సెంటర్ (డిఐసి) మరియు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ (ఎంహెచ్‌ఆర్‌డి)ల సంయుక్తాధ్వర్యంలో ఈ టెక్నో ఫెయిర్ నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఎటువంటి భయాందోళన లేకుండా తమ తమ ఆవిష్కరణలను సమ్మేళనంలో సమర్పించవచ్చని జెఎన్టీయుకె, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ■ మిగతా 2లో




## సాంకేతిక మేథోమధనం

గురువారం ఉదయం ప్రారంభం కానున్న టెక్నో ఫెయిర్‌లో జెఎన్టీయుకె పరిధిలోని వివిధ కళాశాలలు, విద్యార్థులు, ప్రొఫెసర్లు పాల్గొంటున్నారు. ఈ వివరాలను రిజిస్ట్రార్ ప్రొ.వి.వి.సుబ్బారావు వెల్లడించారు. ఈ టెక్నో ఫెయిర్‌లో జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల ఇంజనీరింగ్ విద్యార్థులు సృజనాత్మకతతో కూడిన ఆవిష్కరణలు, స్టార్టప్ ప్రోగ్రామ్‌లు, ప్రాజెక్ట్‌లను ప్రదర్శిస్తారన్నారు. జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఐఎఎస్ టెక్నో ఫెయిర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేస్తారని మరియు విద్యార్థులు ఏర్పాటుచేసిన ప్రాజెక్ట్‌లను సందర్శించి విద్యార్థులకు విలువైన సూచనలు ఇస్తారన్నారు. జిల్లాలోని అన్ని ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు ఈ టెక్నో ఫెయిర్‌లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్‌కు సూచించినట్లు రిజిస్ట్రార్ తెలిపారు. ఈ రెండు రోజుల పాటు జరిగే టెక్నో ఫెయిర్‌కి ప్రతీ ఒక్కరు హాజరు కావచ్చునని, విద్యార్థులు తమ ఆవిష్కరణలు, నూతన సాంకేతిక ప్రక్రియలకు ఇదొక మంచి సదావకాశమని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన కోరారు.